కోయిల్‌సాగర్‌కు నిలకడగా నీటిమట్టం

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు

దేవరకద్ర రూరల్,అక్టోబరు 31 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ లో సోమవారం నీటిమట్టం నిలకడగా ఉంది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32.3 ఫీట్ల ఉంది. ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం ఆగిపోయింది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుం డటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు సెలవుదినాలలో ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

మహబూబ్‌నగర్
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

వనపర్తి మినీ ట్యాంకులో పసికందు మృతదేహం లభ్యం

లభ్యమైన పసికందు మృతదేహం

వనపర్తి క్రైమ్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని నల్లచెరువు (మినీ ట్యాంక్‌బండ్) లో గుర్తు తెలియని నవజాత శిశువు ఆడపిల్ల మృతదేహం లభ్యమైంది. మార్నింగ్ వాకింగ్ కు వచ్చిన వ్యక్తులు శిశువు మృతదేహాన్ని గుర్తించడంతో ఘటన వెలుగు చూసింది వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ఎస్ఐ యుగంధర్ రెడ్డి సిబ్బందితో చేరుకొని శిశువు మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీసి పసికందు మృతదేహాన్ని వనపర్తి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. ఆడపిల్ల వద్దనుకున్న తల్లిదండ్రులు లేదా ఈఘటనకు పాల్పడి ఉండొచ్చని స్థానికులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మినీ ట్యాంక్‌బండ్ నల్ల చెరువు మినీబండ్ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై నిఘా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరారు.

సర్దార్ వల్లభ్ భాయి పటేల్ సేవలుమరువలేనివి

ఘనంగా జయంతి వేడుకలు
నివాళులర్పించిన ప్రముఖులు, నాయకులు

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 31 ప్రభాతవార్త: భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభ్ భాయి పటేల్ చేసిన కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బందిచే జాతీయ సమైకర్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రి, స్వతంత్ర సమరయోధుడిగా(565) సంస్థానాలను విలీనం చేయడంలో సర్దార్ వల్లభ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సర్దార్ వల్లభ్ భాయి పటేల్ చూపిన మార్గంలో పయనిస్తూ భారతదేశ సమైక్యత, సమగ్రతలకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ)ఆశీశ్ సంగ్వాన్, (రెవెన్యూ)డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయి పటేల్ సేవలు చిరస్మరణీయం
జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

వనపర్తి క్రైమ్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: దేశరక్షణ, సమగ్రత కోసం ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయి పటేల్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు అన్నారు. సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ పాలన అనంతరం ఎన్నో స్వతంత్ర రాజ్యా లుగా

వల్లభ్ భాయిపటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

వల్లభ్ భాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎస్పీ

అన్నారు. వారి సేవలను గుర్తు చేసుకొని స్మరించుకున్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరు ఒకే కుటుంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితమూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి ఏఓ రుక్మిణిభాయ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకట్, పోలీసు కార్యాలయం సూపరిండెంట్లు ఇంతియాజ్, రాజవర్ధన్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జలెంధర్ ఎస్పీపీఆర్ఓ రాజగౌడ్, ఎస్సీ సీసీ మధు, జిల్లా పోలీసు ప్రదాన కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి,అక్టోబర్ 31, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధులు, కేంద్ర మాజీ హోం శాఖ మాత్యులు, మాజీ ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 147వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి

ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభ్ భాయి పటేల్ చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

లక్ష్మీపల్లిలో సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉన్న భారత రాజ్యాంగాన్ని తన చాణుక్యతతో ధృఢమైన నిర్ణయాలతో ఏకం చేసి దేశ రక్షణ కోసం సమగ్రత కోసం సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన కృషి భారతీయులందరికి ఆదర్శనీయమని ఆమె అన్నారు.సర్దార్ వల్లభాయి పటేల్ పోరాటమే ఊపిరిగా తన ప్రస్థానాన్ని కొనసాగించి దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరుడని, స్వతంత్రం వచ్చిన దేశాన్ని ఒంటి చేత్తో ఏకం చేసి, వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహనీయుడని, భారత యూనిట్లో కలవడానికి ఇష్టపడని హైదరాబాద్ సంస్థానాన్ని సైనిక చర్య ద్వారా యూనిట్లో కలిపి ఇక్కడ ప్రజల మన్ననలను పొందారని , వారి పోరాటం తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయుధంగా పని చేసిందని దుగ్గి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్షిప్ చైర్మన్ గుబ్బ కిషన్, సభ్యులు శ్రీనివాస్, వీరేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్‌లో..

పెబ్బేరు రూరల్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: పెబ్బేరు మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 38వ వర్ధంతి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 145వ జయంతి వేడుకల సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉక్కుమనిషి గా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ తొలి ప్రధాని దేశానికి సేవ చేసారని స్వతంత్ర్యం అనంతరం రజాకార్ల పాలన నుండి తెలంగాణ ప్రాంతాన్ని సైనిక చర్యల ద్వారా దేశంలో విలీనం చేసారని అదే విధంగా తొలి మహిళా ప్రధానిగా దేశానికి సేవ చేశారన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేదరికాన్ని నిర్మూలించడం కోసం గరిబీ హఠావో నినాదంతో ఎన్నో సంస్కరణలు చేపట్టారని, బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఆమె కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు చిట్టిబాబు, జగదీశ్వర్ రెడ్డి, సునిల్ కుమార్, యుంగధర్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, నరసింహ గౌడ్, యైత్ నాయకులు సాయి గౌడ్, నెట్ రాములు, తోమాలపల్లి చంటి, వినయ్, సాధజక్, అశోక్, ఖాసీం, మాలిక్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర,అక్టోబరు 31 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో సోమవారం వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీపల్లి ప్రభుత్వ ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మురళీధర్, మార్కెట్ డైరెక్టర్ మన్యంకొండ,ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,శ్రీనివాస్‌గౌడ్, అంజనేయులు, అహ్మద్‌బిన్‌ఇషాక్, గ్రామపెద్దలు రాంరెడ్డి,గోపాల్‌రెడ్డి, నాగరాజు,వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే ప్రార్థన చేయిస్తున్న స్వీపర్

పాఠశాల సమయానికి రాని ఉపాధ్యాయులు
ప్రార్థన చేయించిన పాఠశాల స్వీపర్
తరగతి గదిలో ఖాళీ గా కూర్చున్న విద్యార్థులు

పెబ్బేరు రూరల్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మరింది. వనపర్తి సంస్థానంలోనే మొదటిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగా, రెండవ పాఠశాలగా గుమ్మడం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు సుదీర్ఘ చరిత్ర కలదు. ఇంతటి సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 9మంది ఉపాధ్యాయులకు గాను 5మంది మాత్రమే పని చేస్తున్నారు. మిగతా 4పోస్టులు చాలా రోజుల నుండి ఖాళీగా ఉన్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జీవశాస్త్రం, హిందీ, సాంఘీక శాస్త్రం లాంటి సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరు. మరి విద్యార్థులకు ఈ సబ్జెక్టులపై బోధించే వారెవరని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కారణమే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి జయరాములు ఫోన్ లో సంప్రదించగా ఆఫీస్ పని మీద కొద్దిగా లేట్ అయింది అని మాత్రమే వారు వివరణ ఇచ్చారు. ఉన్న 5మంది ఉపాధ్యాయులలో ఒకరు మండల రిసోర్స్ ఆఫీస్ కి వెళ్లారని, ఇద్దరు సర్వీస్ బుక్ పని మీద ఆలస్యం అయ్యారని, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు సెలవు మీద ఉన్నారని, ఇంకొక ఉపాధ్యాయులు దారిలో వస్తున్నాడని స్వీపర్ తెలియజేశారు. విధులపట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

పాలిటెక్నిక్ కళాశాల భవనానికి మరమ్మతులు చేయాలి
అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

విద్యాశాఖ సెక్రటరీ కి వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

వనపర్తి టౌన్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: సోమవారం హైదరాబద్‌లోని బీఆర్‌కె భవన్ లో తెలంగాణ సెక్రటేరియట్ విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ ఐపీఎస్ కలిసి వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని మరమ్మత్తులు చేసి కాపాడలని అలాగే మూసివేసిన హాస్టల్స్ పునర్ నిర్మాణం చేసి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక పాలిటెక్నిక్ జెఏసీ సంయుక్తంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ 1956 సంవత్సరంలో వనపర్తి రాజప్రసాదాన్ని అప్పటి ఎంపీ రాజారామేశ్వర రావు బారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ని వనపర్తి పిలిపించి పాలిటెక్నిక్ కళాశాల కొరకు తన రాజా భవనాన్ని ఇవ్వడం జరిగింది.అప్పటి నుండి కొన్ని సంవత్సరాల వరకు దానికి ప్రభుత్వం రంగులు వేస్తూ వచ్చేవారు. కానీ ఒక దశాబ్దం కింద నుండి విభవనాన్ని కానీ వీటి కోసమే కట్టిన హాస్టల్ భవనాలను కానీ పట్టించుకోవడంతో అవి శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైనదని అందుకోసం అఖిలపక్ష ఐక్యవేదిక సంవత్సరం కాలంగా పోరాటం చేయడంతో మంత్రి పాలిటెక్నిక్ కమిషనర్ 21 కోట్లతో ఎస్టిమేషన్ వేయడం జరిగింది. కానీ డబ్బులు రాకపోవడంతో పని ముందుకు సాగడం లేదు అందుకని వెంటనే డబ్బులు మంజూరు చేసి పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని కాపాడి అలాగే విద్యార్థుల కోసం హాస్టళ్లు తెరిచి వారి భవిష్యత్ ను కాపాడాల్సాందిగా అఖిలపక్ష ఐక్యవేదిక పాలిటెక్నిక్ జేఏసీ విద్యాశాఖ సెక్రటరీ ని కలిసి విన్నవించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ గుప్తా, పాలిటెక్నిక్ జేఏసీ శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు జానంపేట రాములు, సీపీఐ కార్యదర్శి రమేష్, అడ్వకేట్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తిలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం భారతరత్న మాజీ భారత ప్రదాన మంత్రి ఇందిరా గాంధీ 38వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ విగ్రహానికి, అలాగే ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలే వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి తిరుపతయ్య, మత్స్యకార జిల్లా చైర్మెన్ యాదయ్య, మైనార్టీ నాయకులు అనీస్, వనపర్తి పట్టణ నాయకులు చీర్ల జనార్దన్, కౌన్సిలర్ మున్సిలర్ ఫ్లోర్ లీడర్, రాధాకృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మం, భాస్కర్, వైస్ మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డివెంకటేష్, మధు గౌడ్, యాదగిరి, మన్నెంకొండ, వెంకటేశ్వర రెడ్డి, అబ్దుల్లా వేనాచారి, వెంకటేష్, లక్ష్మయ్య, ద్వారపోగు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబనఈల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో 38వ వర్ధంతిని వేడుకల సందర్భంగా ఇందిరగాంధీ విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూడావత్ మోతిలాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 39వ వర్ధంతిని వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా ప్రజారంజక పాలనతో పేద ప్రజల గుండెల్లో ఇందిరమ్మగా నిలిచిన మహోన్నతమైన నాయకురాలని అని కొనియాడారు. నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్, పుల్ల య్య, మధుసూదన్‌రెడ్డి, ఎర్ర శ్రీను, రమేష్, రామకృష్ణ, చందునా యక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అక్రమ మట్టి తరలింపును అరికట్టాలి

వెల్దండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని కర్రెవాణిపల్లి శివారులో తరలిస్తున్న అక్రమ మట్టిని అరికట్టాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు రాచూర్ గ్రామస్తులు ప్రజావాణిలో తహసీల్దార్ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు అందించారు. రాచూర్ గ్రామానికి క్రీడా మైదానం స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్ ను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, పర్వతాలు యాదవ్, నర్సింహ్మారెడ్డి, వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్, గ్రామస్తులు బాలకృష్ణ, రాఘవేందర్, గణేష్‌తో పాటు ఉన్నారు.

రాహుల్‌గాంధీని కలసిన శీనివాసులు

దేవరకద్ర,అక్టోబరు 31 ప్రభాతవార్త: కాంగ్రేస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని సోమవారం బాలానగర్‌లో దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ఓబిసి వైస్‌చైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు ముదిరాజ్ కలిశారు. భారత్‌జోడోయాత్ర సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలో ముదిరాజ్‌ల స్థితిగతులను రాహుల్‌గాంధీకి ఆయన వివరించారు. రాహుల్‌గాంధీతో కలసి శ్రీనివాసులు జోడోయాత్రలో పాల్గొని ఆయనతో కలసి నడిచారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అండగా ఐక్యత ఫౌండేషన్

కల్వకుర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన సంటి యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను ఫౌండేషన్ సభ్యులు యాదగిరిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 31 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులను ఆమె స్వీకరించారు. పెన్షన్ లకు సంబందించిన దరఖాస్తులు(11), ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు(14) మొత్తం 25 దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఆమె ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్‌బాడీ ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

ప్రయత్నం విడవద్దు..పట్టు సడలొద్దు : ఎస్పీ

మహేశ్వరికి డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్న ఎస్పీ కె.అపూర్వరావు

వనపర్తి క్రైమ్,అక్టోబర్ 31 ప్రభాతవార్త: కానిస్టేబుల్, ఎస్సై ప్రిలిమినరి పరీక్ష విజయం సాధించిన అభ్యర్థులకు జిల్లా ఎస్పీ అపూర్వరావు పిలుపు కానిస్టేబుల్, ఎస్సై ప్రిలిమినరి పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులు ప్రయత్నం మానకుండా, పట్టు సడలించకుండా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అపూర్వ రావు పేర్కొన్నారు. గతంలో వనపర్తి లో కానిస్టేబుల్ పోలీసు ఉచిత కోచింగ్ తీసుకొని ఉద్యోగం సాధించి ఉచిత డ్రైవింగ్ శిక్షణలో డ్రైవింగ్ నేర్చుకున్న డి.మహేశ్వరుని సోమవారం జిల్లా సోమవారం జిల్లా ఎస్పీ డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రిలిమినరీ పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులు దేహదా ఢ్యపరీక్షలకు, మెయిన్స్ కు సర్వసన్నద్ధం కావాలన్నారు. ప్రిలిమినరి అర్హతే తమ విజయానికి మెట్లుగా మలుచుకొని అసలైన లక్ష్యాన్ని చేదించాలని సూచించారు. పేదపిల్లలు ప్రభుత్వ ఉద్యోగుల్లో స్థిరపడేందుకు మంత్రి నిరంజన్ రెడ్డి, పోలీసు శాఖ ఎప్పటికప్పుడు తగిన తర్ఫీదును ఉచితంగా అభ్యర్థులకు కందిస్తూ ప్రోత్సహిస్తుందని చెప్పారు. ప్రతిలిమినరి పరీక్షల్లో అర్హత సాధించలేదని నిరాశ పడవద్దని రెట్టింపు ఉత్సాహంతో అత్యున్నత శిఖరాలను అవరోధించేందుకు మెట్లుగా మలుచుకొని ముందడగు వేయాలన్నారు. అర్హత సాధించలేకపోవడం అంటే ఓటమీ చెందామని కుమిలిపోవడం సరైనది కాదని, మనలోని ఆత్మవిశ్వాన్ని, పట్టుదలను చూసి ఓటమీ కూడా కుంగిపోయేలా ప్రయత్నించాల్సని పిలుపునిచ్చారు.

రెడ్‌క్రాస్ బలోపేతం కోసం కృషి చేయాలి : కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 31 ప్రభాతవార్త: సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష రెడ్ క్రాస్ అధ్యక్షుడు, జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ను బలోపేతం చేయడానికి జిల్లా అధికారులు రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు చేయించడానికి వారికి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు. జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు విషయంలో జిల్లా విధ్యాధికారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పాఠశాలలు, కళాశాలలో సభ్యత్వ నమోదు, విద్యార్థుల సభ్యత్వ నమోదుకై రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులకు సహకరించాలని కోరారు. గత సంవత్సరం (2021-2022)లో సభ్యత్వ నమోదులో వనపర్తి జిల్లా మొదటి స్థానంలో రావడం అభినందనీయమని సభ్యత్వ నామోదు కొరకు కృషి చేసిన జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తహసిల్దార్, జిల్లా ముక్య ప్రణాళిక అధికారి వెంకటరమణన ను కొనియాడారు. రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు గురించి రెడ్‌క్రాస్ చైర్మెన్ ఖాజా ఖుతుబుద్దీన్, జిల్లా జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ అహ్మద్ బిన్ ఒమర్ జిల్లా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా

రాహుల్ గాంధీ బసచేసే స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సైదులు

రాహుల్ గాంధీ బస చేసే స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ సైదులు

పెద్దశంకరంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నవంబర్ 6వ తేదీన పెద్దశంకరంపేట మండలంలోకి ప్రవేశిస్తుంది. ఈ క్రమంలో కమలాపూర్ వద్ద మధ్యాహ్నం ఆయన బస చేసే స్థలాన్ని మెదక్ డీఎస్పీ సైదులు సోమవారం పరిశీలించారు. ప్రధాన రహదారిగుండా భారత్ జోడో యాత్ర కొనసాగనున్న రూట్ మ్యాప్‌ను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. రాహుల్ గాంధీ బస ఏర్పాట్లపై టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ జార్జ్, ఎస్ఐ బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ షెట్కార్, జహంగీర్, భాను, విజయ్ ఉన్నారు.

చరిత్ర సృష్టించనున్న రాహుల్‌గాంధీ జోడో యాత్ర

టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్

పాదయాత్రపై ప్రచాక కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ షెట్కార్

పెద్దశంకరంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త: దేశాన్ని ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో చరిత్ర సృష్టిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జోడోయాత్రపై నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ యాత్ర సాగుతుందన్నారు. ఎవరైనా యాత్రలో పాల్గొనవచ్చని తెలిపారు. నవంబర్ 6వ తేదీన నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి నుండి కల్హేర్ మండల పరిధిలోని మాసన్‌పల్లి మీదుగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్యకర్తలు, ప్రజలు ఈ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, కాంగ్రెస్ నాయకులు రాయిని మధుసూదన్, జనార్దన్, జైహింద్‌రెడ్డి, గంగారెడ్డి, జైపాల్‌గౌడ్, మహిపాల్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కవానికుంట సుందరీకరణ పనులు ప్రారంభం

పనులను పరిశీలిస్తున్న కల్లూరి హనుమంతరావు

శివ్వంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏదుల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న తుర్కవానికుంట పనులను దత్తత తీసుకున్న సేవాగళ్ ఫౌండేషన్ సంస్థ, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు, సేవాగళ్ ఫౌండేషన్ ఇంజనీర్ వెంకటేష్, సంస్థ ఇంజనీర్ లావణ్యలు సోమవారం తుర్కవాని కుంటను సందర్శించి కట్ట సుందరీకరణ పనులను ప్రారంభించారు. సేవాగళ్ ఫౌండేషన్, స్థానిక గ్రామ పంచాయితీ పరస్పర సహకారంతో ఈ చెరువు కట్ట రోడ్డును ఇరువైపులా రాతి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా పాదచారుల చెరువు కట్టపై సులభంగా నడుచుకుంటూ వెళ్లేందుకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే కట్ట కింది భాగంలో ఆకుపచ్చ గడ్డితో పేర్చి కట్టను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు పనులు మదలు పెట్టారు. ఈ సందర్భంగా కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ తుర్కవాని కుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తామన్నారు. భవిష్యత్తులో దీనిని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని కల్లూరి హనుమంతరావు అంటున్నారు.

ఘనంగా కార్తీక మాసోత్సవాలు

వెల్దుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి సోమవారం కావడంతో పరిసర ప్రాంత భక్తులు మండలంలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పాల్గొని శివలింగానికి అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన స్వయంభువు శివలింగానికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటే అనుకున్న పనులు అవుతాయనే నమ్మకంతో పరిసర ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తుల పాల్గొని పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి సోమవారం భక్తులు పూజలు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేశం తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన తమను సంప్రదించాలన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతందన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి :సిపిఎం డిమాండ్

నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాల్సి ఉండగా, నర్సాపూర్ ప్రైవైటు పాఠశాలలో అమలు కావడం లేదన్నారు. ఎన్ని బస్‌లుండాలి, ఫిట్‌నెస్, నంబర్ ప్లేట్స్ లేకుండా నడుపుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని కడారి నాగరాజు హెచ్చరించారు.

బివిఆర్ఐటి విద్యార్థులకు మంచి భవిష్యత్

విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు

నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు పేర్కొన్నారు. నర్సాపూర్ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు తల్లిదండ్రులకు సోమవారం పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణురాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో నర్సాపూర్‌లో బివిరాజు ఇంజనీరింగ్ కళాశాలను స్వర్గీయ బివిరాజు స్థాపించారన్నారు. అనంతరం కళాశాలలో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు ఆయన అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజ్‌గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, మేనేజర్ బాపిరాజు, లెక్చరర్‌లు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణురాజు

సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్‌కు ఘన నివాళులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనిదని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,రాజ్‌కుమార్, శ్రీకాంత్, వాని,రవి, చంద్రం, భూపాల్ పాల్గొన్నారు.

ఐక్యభారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌దే...

సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర్య భారతవనిని రూపశిల్పింగా, రైతుల అభ్యున్నతికి పాటుబడిన వ్యక్తిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, 550 సంస్థానాలను విలీనం చేసి ఐక్య భారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సినియర్ నాయకులు మంగళి యాదగిరి, వనం నర్సింలు, నాయకులు స్వామి పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో పటేల్ విగ్రహాని పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

పటేల్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి...

సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తిసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ జయంతి సందర్భంగా మండల పరిధి శాలీపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు నర్రా గణేష్ ఆధ్వర్యంలో వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. అనంతరం దేశ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మూర్తి అశోక్, ఎల్లం, మహేష్, ఎరుకల ప్రవీణ్, ఆంజనేయులు, నగేష్, బాలేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శాలీపేటలో పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు

చిన్నశంకరంపేటలో పటేల్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త

నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం నర్సాపూర్‌లోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బోర్లెపు శ్రీనివాస్‌గుప్త సమక్షంలో ఆర్యవైశ్య సమావేశంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈమేరకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శిగా జొన్నవాడ మల్లేషం గుప్త, కోశాధికారిగా ప్రొద్దుటూరి హరీష్‌గుప్త, ఉపాధ్యక్షులుగా సోలేటి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గౌరవాధ్యక్షులుగా రేఖ వెంకటేశం గుప్త, నోముల శ్రీనివాస్ గుప్త లు ఎన్నికయ్యారు. నర్సాపూర్ ఆర్యవైశ్యుల సంఘం కార్యవర్గ కమిటీ తో పాటు కార్యవర్గ సభ్యులను కూడ ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా కొత్తగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల సాధనకోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈమేరకు ఈ పదవిని అప్పగించి నందులకు సరైన న్యాయం చేస్తానని పేర్కొంటు ఈ పదవిని కట్టబెట్టి నందులకు గాను ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి...

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి అన్నారు. సోమవారం నాడు ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ప్రధానమంత్రిగా భారతదేశానికి ఇందిరాగాంధీ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు బైరం కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు దండు శివ, బిసి సెల్ జిల్లా కార్యదర్శి విప్లవ్‌కుమార్, చాకలి వెంకటి (వైఎస్), యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మద్దూరి భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మధుగౌడ్, బొట్ల బాబు, మర్కు సతీష్ సగర, శ్రీకాంత్, ఎర్రం సత్యం, కుంట రాకేష్, నేరు, భాస్కర్, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



సమస్యలను తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్

ప్రతి సోమవారం ఒక వార్డు పర్యటన...

మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 31, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సమస్యలు తీర్చేందుకు పాలకవర్గం వార్డుల్లో పర్యటించింది. సోమవారం నాడు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆద్వర్యంలో పాలకవర్గ సభ్యులతో పాటు మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఒకటవ వార్డు ఎస్‌సి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలు తీర్చేందుకుగాను తమ పాలకవర్గం వార్డుల పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుండి ప్రతి సోమవారం ఒక వార్డు చొప్పున పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటామని, దశల వారిగా అట్టి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అందులో బాగంగా ఈరోజు ఒకటవ వార్డులోని సమస్యలను తెలుసుకున్నామన్నారు. వార్డులో మంచినీటి సరఫరా,విద్యుత్‌దీపాలు, మురికి కాలువల పరిశుభ్రత లాంటి పనులు ఎస్సీస్టాబ్‌కింద మంజూరైన నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం గురించి అవసరమున్న చోట్లను గుర్తించి నెలరోజుల లోపు పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్ దీపాల మరమత్తు పనులు మాత్రం వెంటనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కొత్తగా చేపట్టిన ఎస్‌సీ స్లాబ్ పనుల కింద టెండర్లు పూర్తి కావస్తున్న సందర్భంగా పనులను అతి త్వరలోనే ప్రారంభిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాంరెడ్డి, బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, కాలేరు ప్రసాద్‌రావు, విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్, నాయకులు చింతల యాదగిరి, దేవుని రాజు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన సదస్సు

మర్కుక్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నర్సన్నపేటలో సర్పంచ్ మాధవిరాజిరెడ్డి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై అందరూ అవగాహన కలిగివుండాలని సూచించారు. గ్రామాల్లో కులాలకతీతంగా సమానత్వంతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఏఎస్ఐ, కార్యదర్శి శ్వేత, ఆర్ఐ నర్సింలు, ఉపసర్పంచ్ కృష్ణవేణిశ్రీశైలం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సన్నపేటలో పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : జడ్‌పిటిసి

కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త: రైతుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ అన్నారు. సోమవారం పోతంశెట్టిపల్లి, వసురాం తండా, దేవుని వెంకటాపూర్ గ్రామాల్లో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు గడ్డమీది నాగరాణి నర్సింహులు, మోతి పాండు, నెల్లి కిష్టయ్యతో కలిసి జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2060, బి గ్రేడ్‌కు క్వింటాల్‌కు రూ.2040 చెల్లిస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గల్వ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ సిద్ధిరాములు, ఎంపీడీవో ప్రవీణ్, ఏడుపాయ డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, ఏపీఎం దైవ సుశీల్వ, ఉప సర్పంచి వినోద్‌నాయక్, ఐకేపీ సిబ్బంది యాదగిరి, నర్సింలు, వెంకటేష్ నాయక్, యశోద, మంజుల, సబిత, ఏఈవో వినతి భవాని, జగన్ నాయక్, కవిత, పాండు నాయక్, మోహన్, సాయిని సిద్ధిరాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

చెరువులో చేపపిల్లలను వదిలిన జడ్పీటీసీ...

కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మత్స్యకారుల అభివృద్ధికి చేపల పెంపకం ఎంతో తోడ్పడుతుందని జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని పెద్దచెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో బొచ్చ, రవ్వ, మిర్గం రకాలకు చెందిన 1,91,700 చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ హాజరై స్థానిక నాయకులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ భరత్, మత్స్యకారులు నవాజ్, లక్ష్మయ్య, సత్యం, కిషన్, బాలయ్య పాల్గొన్నారు.

కొంగోడ్‌లో...

మండలపరిధిలోని కొంగోడ్ గ్రామంలోని చెరువులో సోమవారం చేప పిల్లలను సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి చేతుల మీదుగా వదిలారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి, మత్స్యశాఖ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఇందిరా గాంధీకి ఘన నివాళులు

కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో బస్‌స్టాప్ ఆవరణలో సోమవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దర్జి రాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు, మాజీ అధ్యక్షులు పుల్లబోయిన దుర్గేష్, శ్రీకాంత్, చందు, నరేష్, విఠల్, దుర్గేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్

పిహెచ్‌సిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. సోమవారం కొల్చారంలో ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్ నాయక్‌తో కలిసి రోగులకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పట్లోరి అనిల్ కుమార్, గంగసాని మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారెల్ల అనిల్‌కుమార్, పైతర సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ ఎస్సీ సెల్ నాయకులు సయ్యద్ అక్రమ్, సీనియర్ నాయకులు కోనాపూర్ దాసు, ఆగంగౌడ్, తుక్కాపూర్ రాములు, నర్సింలు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీర్, ఆయుబ్, మండల సోషల్ మీడియా ఇంచార్జి ఆయిలి నవీన్, చౌరిగారి నర్సింలు, ఉపేందర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాలు

చిన్నశంకరంపేటలో స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త: పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ షష్టిమ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండురోజులపాటు నిర్వహించే ఈ మహోత్సవాలలో సోమవారం అగ్ని ప్రతిష్ట, గణపతి పూజ, యజ్ఞం, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు మల్లుపల్లి, చందాపూర్, జంగరాయి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రైబస కన్వీనర్ లక్ష్మారెడ్డి, సర్పంచి రాజిరెడ్డి, మాజీ సర్పంచికుమార్‌గౌడ్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎంపిపి జ్యోతిసురేశ్ నాయక్ తదితరులు

నర్సాపూర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మాజీ ప్రదాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరాగాంధీ సమాజానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్,నాయకులు రాధాకృష్ణాగౌడ్, సురేశ్‌నాయక్, మాజీ సర్పంచ్ అశోక్, శ్రీశైలంయాదవ్, దుర్గేష్, రశీద్, మల్లేష్‌యాదవ్, ఉదయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో శనగ విత్తనాలు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): రైతులు యాసంగి పంటలో భాగంగా సాగుచేసే శనగ విత్తనాలు జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని హనుమాన్ ఫర్టిలైజర్స్‌లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు. కెజి విత్తనాలకు రూ.63, క్వింటాల్‌కు రూ.6,300, 25 కేజీల బస్తాకు రూ.1575 చెల్లించి విత్తనాలను పొందవచ్చన్నారు. ఆసక్తిగల రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకంతో విత్తనాలను పొందాలని సూచించారు.

చేపల కోసం వేసిన వలలో చిక్కి యువకుడి మృతి

మెదక్ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: చేపల కోసం వెళ్లి వలలో చిక్కి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాతూర్ గ్ర

జాతీయ స్థాయి ఖోఖో టోర్నీలో ఆడుతున్న పాములపర్తి క్రీడాకారిణి

జాతీయ స్థాయి ఖోఖో టోర్నీలో పాములపర్తి విద్యార్థికి చోటు

మర్కుక్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): మహారాష్ట్ర సత్తార్‌జిల్లాలో జరుగుతున్న జాతీయ స్థాయి ఖోఖో టోర్నీకి మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన అశృత రాష్ట్రం నుండి ఎంపిక కావడం పట్ల ఎంపిపి పాండుగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ మండలం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికై ఆదివారం జరిగిన హిమాచల్‌ప్రదేశ్ జట్టుతో తెలంగాణ రాష్ట్ర జట్టు విజయభేరి మోగించిందని, క్రీడలో పాములపర్తి క్రీడాకారిణి అశృత క్రియాశీలకంగా ఆడి మంచి గుర్తింపు తెచ్చిందని కొనియాడారు. సోమవారం ఢిల్లీతో మన రాష్ట్రం తలపడనున్నట్లు తప్పకుండా విజయం సాధిస్తారని, రాబోయే రోజుల్లో క్రీడాకారిణి అశృతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

దేశంలో ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఎఫ్‌సిఆర్‌ఐ

-ఐఎఫ్ఎస్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్

ములుగు ఫారెస్ట్ కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న డోబ్రియాల్

ములుగు, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): దేశంలోనే ప్రధాన సంస్థల్లో ఒకటిగా అవతరించే సామర్థ్యం కలిగి ఉన్నటువంటి అటవీ కళాశాల పరిశోధన సంస్థ ఒకటి అని ఐఎఫ్ఎస్, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ పేర్కొన్నారు. సోమవారం భారతీయ జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో భాగంగా హైద్రాబాద్‌లోని తెలంగాణ అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థను ఆర్ఎం డోబ్రియాల్ సందర్శించి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ములుగు ఫారెస్ట్ కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ఫ్యాకల్టీతో తన అనుభవాలను మరియు త్వరలో అమలుచేయబోయే ఆలోచనలను వారికి వివరించారు. ఉపాధ్యాయులు అందరూ పెద్దఎత్తున అనువర్తన పరిశోధన కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రోత్సహించారు. తెలంగాణలో సిల్వికల్చర్, ఆగ్రో ఫారెస్ట్రీ నమూనాలను అమలు చేయడంపై ఎఫ్‌సిఆర్‌ఐ దృష్టిలో పెట్టాలని ఆయన తెలిపారు. అనంతరం అటవీ కళాశాలలో పండ్ల తోటను ప్రారంభించి ఫారెస్ట్ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్‌సి, అటవీ కళాశాల డీన్, సిఎం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్, ఐఎఫ్ఎస్ శ్రీనివాస్‌రావు, సిద్దిపేట జిల్లా డీఎఫ్ఓ శ్రీధర్‌రావు, ఐఎఫ్ఎస్‌సి జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో హోమియో వైద్యశాల ప్రారంభం

హోమియోపతి వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ లో సోమవారం ప్రభుత్వ ఆయుష్ హోమియోపతి వైద్యశాలను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ పరిధిలో ఉన్న ప్రజలు హోమియోపతి వైద్యంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హోమియోపతి వైద్యశాలను నూతనంగా ఏర్పాటుచేసిన వైద్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, స్థానిక కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీధర్, మర్కుక్ వైద్యాధికారి డాక్టర్ మెరుగు శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆయూష్ ప్రశాంత్, అడిషనల్ డైరెక్టర్ లింగరాజు, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్, హోమియోపతి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో పౌర హక్కుల దినోత్సవం

పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వర్గల్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా వర్గల్ మండలం మైలారం గ్రామంలో ఎంపిడిఓ మేరిస్వర్ణకుమారి, గ్రామ సర్పంచ్ మంజుల కృష్ణ, గౌరారం ఏఎస్ఐ మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న కులమతాలకు ఎదురయ్యే సమస్యలను అడుగు తెలుసుకున్నారు. రాజ్యాంగానికి సంబంధించి హక్కులను వివరించి అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కనకయ్య, వార్డు మెంబర్లు ప్రభాకర్, అంజి, ఏఈ సంతోష్‌కుమార్, వ్యవసాయాధికారి వెంకటరమణి, అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు శివ, నర్సింలు, రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి

మర్కుక్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ నిర్వహించి సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్‌రాధాకృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశ ఐక్యమత్యం, సమగ్రత బాధ్యతను కాపాడడానికి స్వయంగా అంకితం అయ్యారని, తోటి వారందరిలో సత్య నిష్టతో వల్లభాయ్‌పటేల్ దేశ ఏకీకరణ స్ఫూర్తితో పనిచేశారని గుర్తుచేశారు. ఆయన అడుగుజాడల్లో దేశ పౌరులు అందరూ ముందుకు సాగాలని తెలిపారు. దేశ అంతర్గత భద్ర తను పటిష్టపర్చడానికి స్వీయ తోడ్పాటుఅందిస్తానని సత్యనిష్టతో తీర్మాణం చేసిన గొప్పనాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, చిన్నికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిఖాన్, శ్రీనివాస్‌రెడ్డి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జీదారుల నుండి తీసుకున్న అర్జీలను త్వరగా పరి ష్కరించాలని అధి కారులకు సూచించారు. పరిష్కరించిన సమస్యల వివరాలను అధికారులను ఎప్పటికప్పుడు నివేదిక అందించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావాణికి ఆసరా ఫించన్లు, రెండు పడకల గదు లకు సంబందించి 43 ధరఖాస్తులు వచ్చాయ న్నారు. అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా 3నిమిషాలు నిలబడి అధికారులు, అర్జీదాలతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో చెన్నయ్య, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహ్మాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

పోడు భూముల్లో వ్యవసాయం జరుగుతున్న గ్రామాలలో శుక్రవారం లోగా గ్రామసభలు నిర్వహించి పోడు భూముల లబ్దిదారులవి వరాలను అటవీ హక్కుల చట్టం ప్రకారం డివిజనల్ లెవల్ అధికారుల అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎఫ్ఆర్‌సి కమిటి సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ హక్కు చట్టం ప్రాకారం 2005 డిసెంబరు 13 క్రితం వరకు భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఆయా భూములకు హక్కులు కల్పించాలన్నారు. ఈ భూములకు సంబందించినహక్కులు కల్పించేందుకు గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన అటవీ హక్కుల చట్టం కమిటి ఏర్పాటు చేసి భూముల విస్తీర్ణంతో పాటు సంబందిత అధికారులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి, సిద్దిపేట గజ్వేల్ ఆర్డీవోలు అనంతరెడ్డి, విజయేందర్‌రెడ్డి, ఎఫ్ ఆర్ ఓలు సర్వేయర్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు

మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

రాయపోల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త : మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ నేత చిందం రాజ్‌కుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లిలో వికలాంగుని కుటుంబాన్ని వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే చర్లగూడెం, తాండారుపల్లి గ్రామాలలో దివ్యాంగులతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వ హయంలో తెలంగాణ వ్యాప్తంగా తాగునీటిని అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కె దక్కిందన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్య ఉందని తెలుసుకొని వారికి తాగునీటిని ఇంటింటికి అందించారని తెలిపారు. ఈ రోజు టీఆర్ఎస్ గెలుస్తుందని జీర్ణించుకోలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను అనేక విధాలుగా మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధిక మెజారిటితో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగి ఉన్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, ఒక అడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎంతో ఖర్చు అవుతుందని అది తెలుసుకొని కళ్యాణలక్ష్మి, షాది ముభారక్, రైతుబంధు, రైతు బీమా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కె దక్కిందని రాజ్‌కుమార్ అన్నారు. ఆయనతో పాటు గాజులపల్లి సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మోహన్‌రావు, అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మునుగోడు ప్రచారంలో మర్కుక్ నేతలు

మర్కుక్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, సర్పంచ్ భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, పాతూరు టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశ్‌ముదిరాజ్‌లు ఇంటింటికి తిరుగుతూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏ ఇంటికి వెళ్ళినా కెసిఆర్ మా నాయకుడు అని, టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని ఓటర్లు చెప్తున్నట్లు తెలిపారు.

ఫ్లోరైడ్ బాధితులతో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న మర్కుక్ నేతలు

గురుదాస్ గుప్త చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిపిఐ నాయకులు

గురుదాస్ దాస్ గుప్త ఆశయ సాధనకు పోరాటం సాగిద్దాం

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్...

హుస్నాబాద్, అక్టోబరు31, ప్రభాతవార్త

కార్మికుల, రైతుల బతుకుల మార్పుకోసం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన భారత పార్లమెంట్‌లో ప్రజల పక్షాన గొంతు వినిపించిన మాజీ పార్లమెంట్ సభ్యులు గురుదాస్ దాస్ గుప్త ఆశయాల సాధన కోసం పోరాటాలు సాగిద్దామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. సోమవారం ఆయన మూడవ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లేష్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, మహిళ నాయకులు పద్మ, రజిని నాయకులు జనగాం రాజ్ కుమార్, సుదర్శనచారి, మల్లయ్య, మల్లారెడ్డి, బాలయ్య, భాస్కరాచారి, ఎల్లయ్య, కనుకవ్వ, గణేష్, అక్బర్, విజయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

యాలాల అక్టోబరు 31, ప్రభాతవార్త :

ప్రభుత్వ అందించే వివిధ కార్పొరేషన్ రుణాలను లబిందదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా పేర్కొన్నారు. ఎస్టీ కార్పొరేషన్ కింద యాలాల మండలం సంగాయిపల్లి తాండాకు చెందిన సరితకు ట్రాక్టర్ మంజూరైంది. ఈ ట్రాక్టర్‌ను సోమవారం ఎంపిపి చేతుల మీదుగా మండల కేంద్రంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగ ఎంపిపి మాట్లాడుతూ కెసిఆర్ సర్కార్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోందన్నారు. వివిధ వర్గాలకు కార్పొరేషన్‌ల కింద సబ్సిడీ రుణాలు అందిస్తూ చేయూతన్విడం హర్షనీయమన్నారు. కార్పొరేషన్‌ల కింద మంజూరైన సబ్సిడీ యూనిట్‌ల ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు. అధికారులు ఉన్నారు.

9న హజ్రత్ ఖాజా హసన్ బస్‌రి ఉర్సు ఉత్సవాలు

కోట్‌పల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త;

కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గుట్టలో హజ్రత్ ఖాజా హసన్ బస్‌రి ఉర్సు ఉత్సవాలు నిర్వహిం చడం జరుగుతుందని ఉత్సవాలు కమిటీ మహమ్మద్ ఖాజాపాషా తెలిపా రు. ఈనెల 9న సమాబరామది సందల్ షరీఫ్ ఖాజా పహడి, ఈనెల 10న ఉదయం ఏడు గంటలకు దీపారాధన, ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు ఫాతిహా మరియు ఖత్మే ఖురాన్, దివాగో ఉంటదన్నారు. ఉర్సు ఉత్సవముకు వికారాబాద్ జిల్లా ప్రజలు భక్తులు హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

అందరి సహకారంతోనే గ్రామం అభివృద్ధి

పెద్దేముల్, అక్టోబరు 31, ప్రభాతవార్త:

అందరి సహకారంతోనే గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోందని సర్పంచ్ ఆర్.శ్రావన్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల పరిధి లోని మంబాపూర్ 10వ వార్డులో గ్రామపంచాయతీ నిధులు రూ.4 లక్షల తో సీసీ రొడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్, శ్రావన్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి యాలటి శ్రీనివాస్, వార్డు మెంబర్లు కిరణ్, యాదయ్య, బాలప్ప, యేసు, మోహి ద్, టిఆర్ఎస్ గ్రామకమిటి యాత్ అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామస్థులు రత్నం, సామెల్, అనంతయ్య, నర్సిములు, అశోక్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

- ఏఐటియూసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్

తాండూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త: కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఏఐటియూసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్ పేర్కొన్నారు. సోమవారం ఏఐటియూసి ఆవిర్భావ వేడుకలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటియూసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్ ఆధ్వర్యంలో కార్మిక నేతలు, కార్మికులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటం తో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం, వారి మెరుగైన జీవితాల కోసం 1920లో స్వాతంత్ర్య సమరయోధులు లాలాలజపతిరాయ్, క మ్యూనిష్టుల నేతృత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియూసి)ని స్థాపించడం జరిగిందని గుర్తుచేశారు. నిస్వార్థంగా, అంకితభావంతో కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం ఏఐటియూ సి నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోనేందుకు కార్మికులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు లక్ష్మణ్, రవీందర్, గోపాల్, అశోక్, వెంకట్, దస్తప్ప, విజయ్, కార్మికులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్ సేవలు వెలకట్టలేనివి

ములుగు, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం హైద్రాబాద్‌లోని హుస్సేన్ సాగర్ మీదుగా పీపుల్స్ ప్లాజా నుండి సంజీవయ్య పార్కు వరకు ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటలవరకు పోలీస్ కమిషనరల్ అనుమతితో జరిగిన 2కె రన్ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని హంస హోమియోపతి వైద్య కళాశాలలో ఆసుపత్రి, పరిశోధన సంస్థ డైరెక్టర్లు ఉమేష్, డాక్టర్ పద్మజ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమేష్ మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, ముఖ్యంగా భారతదేశం సమగ్రతను, సమైక్యతను పరిరక్షించే విషయంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు. 2కె రన్ కార్యక్రమంలో 150 మంది హంస హోమియోపతి విద్యార్థులు ఉత్సాహంగా పల్గొని సమైక్యత నినాదాలు హోరెత్తిస్తూ అందరిని ఆకట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కత్తి శ్రీనివాస్‌బాబు, అధ్యాపకులు డాక్టర్ సంతోష్‌కిరణ్, మస్తాన్‌వలీ, అవినాష్, ఫాతిమా, విజయ, సాగరిక, కావ్య, రోజా, సాయి, శృతి, లోహిత్, గౌతం, వినయ్, రాజ్యలక్ష్మి, ఫిరాసత్, మనీషా, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ ఫ్లాజా వద్ద 2కె రన్‌లో పాల్గొన్న ములుగు హోమియోపతి వైద్య విద్యార్థులు

గ్రామ పంచాయతీలో శిక్షణ ఐఏఎస్ అధికారులు

నాగారం గ్రామాన్ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

హుస్నాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త

హుస్నాబాద్ మండలంలోని నాగారంగ్రామాన్ని సోమవారం శిక్ష ఐఏఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తీరుపై ప్రజల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో భాగంగా మరో ఐదు రోజుల పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో శిక్షణ ఐఏఎస్ అధికారులు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలు తీరును అధ్యాయనం చేయనున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ బత్తుల సునితశ్రీనివాస్, హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి మండలంలో...

బెజ్జంకి మండలంలో సోమవారం ఐఏఎస్ శిక్షణ అధికారుల బృధం పర్యటించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు హరీష్‌కౌషిక్, మనోజ్‌కుమార్, హరీష్‌కభీర్, మీనల్, మంజూరాణి పాల్గొని ప్రభుత్వాల సంక్షేమ పథకాలలతో పాటు పలు అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల ఐలయ్య, ఎంపిపి లింగాల నిర్మల, తహశీల్దార్ విజయప్రకాష్‌రావు, ఎంపిడివొ అంజయ్య, ఎంపివొ విష్ణుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సపాయి కార్మికులకు ఉచిత బీమా పాలసీ అందజేత

జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): గ్రామాల్లో నిత్యం పరిశుభ్రత వాతావరణం కొరకు కష్టపడి పనిచేసే సపాయి కార్మికులకు ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్ సొంత డబ్బులతో ఒక్కొక్కరికి రూ.10 లక్షల బీమా పాలసీలు చేయించి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కొరకు నిత్యం కష్టించి పనిచేస్తున్న సపాయి కార్మికులు తమ ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా సేవలు అందిస్తున్న వారి కుటుంబానికి అండగా నిలవాలని ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాదబీమా అందేలా ఎపిజివిబి బ్యాంకు ద్వారా మాందాపూర్, మునిగడప గ్రామాల్లో పని చేస్తున్న సపాయి కార్మికులకు చేపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాందాపూర్ సర్పంచ్ లింగాల బిక్షపతి, సపాయి కార్మికులు నాగయ్య పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి మిత్రుల చేయూత

వర్గల్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త): భర్త చనిపోవడంతో వీధిన పడిన స్నేహితురాలిని పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదుకొని చేయూత అందించిన సంఘటన వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామంలో జరిగింది. తునికిఖాల్సా గ్రామానికి చెందిన బింగి శ్రీనివాస్(39) గుండెపోటుతో అక్టోబర్ 13వ తేదీన మరణించడంతో అతని భార్య ఉమారాణి కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఉమారాణితో పాటు 2003లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు లక్షా 6వేల రూపాయలు ఉమారాణి కూతురు పేరు మీద డిపాజిట్ చేయించారు. అలాగే తమవంతు పలువురు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రురాలి కుటుంబాన్ని ఆదుకోవడం తమకు చాలా సంతోషంగా ఉందని, సమాజంలో చాలా మంది పేదలు ఉన్నారని అలాంటి వారికి చేయూత అందించి ఆదుకోవాలని వారు కోరారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

దుబ్బాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త: మండల పరిధిలో రామక్కపేట గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు సంగెపు బుదవ్వ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, ఎంపిటిసి సంగెపు శోభస్వామి, వార్డుసభ్యులు ఉన్నారు.

ఐక్యతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్

-నెహ్రూ యువ కేంద్రం యువజన అధికారి రంజిత్‌రెడ్డి...

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ఐక్యతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నెహ్రూ యువ కేంద్రం యువజన అధికారి రంజిత్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పుర్స కరించుకుని నెహ్రూ యువ కేంద్రం సిద్దిపేట ఆధ్వర్యంలో సిద్దిపేటలోని సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ను ండి రూరల్ పోలీస్‌స్టేషన్ వరకు 2కె రన్ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఇంచీర్జా మ

ఛట్ పూజల్లో పాల్గొన్న సునిత పాండురంగారెడ్డి

ఛట్ పూజా కార్యక్రమానికి హాజరైన సునిత

అమీన్‌పూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త: ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు కట్టపై సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి సునిత పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునిత పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ఉత్త భారతీయులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునుగోడులో కౌన్సిలర్ ప్రచారం



మునుగోడులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్

జిన్నారం, అక్టోబరు 31, ప్రభాతవార్త: నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికలను పురష్కరించుకుని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ విచంద్రారెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సి పాలిటీ పరిధిలోని 23వ వార్డు రాంనగర్‌లో ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓట్లతో మద్దతు పలికి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలకు చంద్రారెడ్డి వినతి చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజావాణి కార్యక్రమాన్ని, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణితో కలిసి జిల్లా ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరకాస్తులను స్వీకరించారు. ఆయా అర్జీలను క్షణ్ణంగా పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. వివిధ సమస్యలపై 45 అర్జీలు వచ్చాయని, ఎక్కువగా పెన్షన్, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. అర్జీదారుకు సంబంధిత సమస్య పరిష్కారం కానట్లయితే అధికారులు అందుకు గల కారణంను వివరించాలని, తమ పరిధిలో చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారరెడ్డి, డిఆర్ఓ రాధికా రమణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లితే చర్యలు : కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త : అనుమతి లేని వాహనాలలో ప్రజా రవాణా చేయడం, పరిమితికి మించి ప్రయాణీకులను తీసువెళుతున్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో అక్రమ రవాణా అరికట్టడంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని ప్రైవేట్ వాహనాలలో ప్రయాణికులను చేరవేయొద్దని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లవద్దన్నారు. ఆయా విషయాలపై ప్రైవేటు వాహన యాజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేటు వాహన యజమానులు అనదికారికంగా వాహనాలు నడపకుండా ప్రజారావాణా చేయకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్, రవాణా శాఖలదని అన్నారు. బస్టాండ్‌కు 500 మీటర్ల దూరం వరకు ప్రైవేట్ వాహనాలతో ప్రయాణీకులను ఎక్కించుకోరాదని ప్రైవేట్ వాహనదారులకు తెలుపాలని చెప్పారు. అనుమతి పత్రాలు లేని వాహనాలు ఎక్కువగా తిరిగే రూట్లలో రవాణా, పోలీస్, ఆర్టీసీ శాఖల అధికారులు సంయుక్తగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అనదపు ఎస్పి ఉష విశ్వనాథ్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శివలింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రీయ ఎక్తా దివస్

సంగారెడ్డి , అక్టోబర్ 31, ప్రభాతవార్త: నేషన్ యూనిటీ డే (రాష్ట్రీయ ఎక్తా దివస్), ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల అయిన వ్యవసాయ ఇంజనీరింగ్ బీటెక్ విద్యార్థులు "2 కె రన్" ను సంగారెడ్డి ఐబి నుండి పాత బస్టండ్ వరకు వివిధ సామాజిక కార్యకర్తల సహాయంతో దిగ్విజయంగా నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాలలో క్లిన్, గ్రీన్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిజివో ప్రెసిడెంట్ డాక్టర్ డి వైద్యనాథ్, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ కూన వేణు, కార్పొరేటర్ కూన సతీష్ లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రస్థుత పరిస్థితులలో చదువుతో పాటు జాతీయత భవన యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యతను సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని తెలియజేస్తే, కుల, మత, ప్రాంత బెదాలు లేకుండా అందరు ఐక్యమత్యంతో దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి రమేష్ మాట్లాడు తూ దేశాభివృద్ధిలో వ్యవసాయరంగం పాత్రను ఐకమత్యంతో పనిచేస్తే కలిగే లాభాలు కులంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, డాక్టర్ పద్మ, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలీంటర్స్ సుమారు 100 మంది పాల్గొని ఎక్తా దివస్ చేస్తూ జాతీయ ఐక్యతను చాటి చెప్పారు.

నవంబర్ 9న సదరం శిబిరం

సంగారెడ్డి , అక్టోబర్ 31, ప్రభాతవార్త: నవంబర్ 9న సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి)లో సదరం శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మూడవ మంగళవారం రోజ జరుగు సదరం శిబిరాన్ని నవంబర్ మాసంలో రెండవ బుధవారం నాడు నిర్వహించనున్నట్ల ఆమె తెలిపారు. సంబంధిత స్లాట్స్ నవంబర్ 1న కేటాయించడం జరగుతుందన్నారు. మీసేవా ద్వారా స్లాట్స్ బుక్ చేసుకోని సదరం శిబిరానికి హాజరు కావాలని ఆమె తెలిపారు.

రాహుల్ గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలి

పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సం జీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లోని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరరంపేట మండలం కోలపల్లి నుంచి జోడో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని అన్నారు. భారత్ జోడో యాత్ర లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పాలనతీరుపై కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికి ఉద్యోగాలు వస్తాయని ప్రజలు ఆశించారు కాని నిర్సుతామే మిగిలిందన్నారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గతంలో డీఏపీ , యురియా ధరలు రూ.750 ఉంటే వాటి ధర ప్రస్తుతం రూ.1500 కేంద్ర ప్రభుత్వం పెంచి రైతుల నడ్డీ విరుస్తుందన్నారు. నిరుద్యోగుల కొరకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఉసే లేదని గుర్తు చేశారు. బిహెచ్ఇహెల్, హెచ్ఎల్ తదితర పెద్ద పెద్ద కంపెనీలు ప్రైవేట్ పరం చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలొని రాహుల్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్‌సేట్, సద్దాం, అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

సంగారెడ్డి మున్సిపల్‌లో నిధుల వినియోగం

అధికారులను ప్రశ్నించిన సభ్యులు

సంగారెడ్డి, అక్టోబరు 31 ,ప్రభాతవార్త: సంగారెడ్డి మున్సిపాలిటిలో వివిద పద్దుల కింద అధికారులు వ్యయం చేస్తున్న తీరును పలువురు కౌన్సిలర్‌లు అధికారులను నిలదీశారు.సంగారెడ్డి మున్సిపల్ సమావేశం సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ఆధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ ఎం.నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనులు,వాటికి అయిన వ్యయం గురించి సమావేంలో ప్రస్తావించారు. శానిటేషన్ పేరుతో మార్కెట్‌లో ఏక్కడలేని విధంగా కొబ్బరి నూనేకొనుగోలు చేయడానికి కిలోకు ఆరువందలు చెల్లిం చారని, బ్రాండ్ కంపెని కొబ్బరి నూనే, 350కి మించిలేదని,అయినా అధికారులు ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా వ్యయం చేస్తూన్నారని ఆయన ఆరోపించారు. పన్నులు వసూలు చేయడానికి, ప్రచారం కోరకు ప్రైవేటు ఆటోలు ఉపయోగించి 89వేలు ఆదనంగా ఖర్చుచేశరని అన్నారు. ఒక్కరోజు ఆటో ఆద్దే 2800 వందలు ఇచ్చారని, ఇది న్యాయామా అంటూ అయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి కలెక్టరేట్ కార్యలయం వరకు ఎల్ఇడి బల్బులు వేశారని, అందుకు 5లక్షలు బిల్లులు చేశారని. ఇవి ఏలెక్కన సమంజసమని అన్నారు. మార్కెట్‌లో ఉన్న రేట్లకు, సరిచూసిన ఇవి ఎక్కువేనని అన్నారు. ఆజాదిక అమృత్ వహోత్సవ్ కోరకు ఇచ్చిన నిధులను, వజ్రోత్సవాలకు వినియోగించడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పరిధిలో 248మంది సిబ్బంది ఉన్నప్పటికి, వారిని సరైన విధంగా వినియోగించడంలేదని అన్నారు. సిబ్బంది ఎంత మంది ఉన్నారో మేము చూస్తామని, ఒకసారి అందరిని మాముందు ప్రదర్శింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్10న సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొబ్బరి నూనేను ప్రభుత్వం సూచించిన సంస్థనుండే కొనుగోలు చేస్తూన్నామని కమీషన్ చంద్రశేఖర్ బదిలిచ్చారు. ప్రభుత్వరేట్ల ప్రకారంమే ఎల్ఇడి బల్బుల బిల్లులు చేశామని ఏఇ బదులిచ్చారు. పేదల ఇండ్లను ఇష్ట నుసారంగా కూల్చుతున్నరని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే జరిమానాలు వేయాలని, ఇలా కూలగోట్టటం, ఏమిటని 20వార్డు కౌన్సిలర్ ప్రశ్నించారు. నెలల తరబడి కార్యాలయం చుట్టు తిరిగినా అనుమతులు ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు.దరఖాస్తు చేసిన తర్వాత 21రోజులలో అనుమతులు అధికారులు ఇవ్వకుంటే, తదుపరి రోజు అనుమతులు లభించినట్టేనని కమీసన్ బదులిచ్చారు. పనులు చేసినప్పటికి సకాలంలో బిల్లులు చేయడంలేదని కౌన్సిలర్ మరో కౌన్సిలర్ ప్రశ్నించారు. చెత్తను ఆయ వార్డులలో నుండి తరలించడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపడంలేదని, పలువురు సభ్యులు ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోంగుల విజయలక్ష్మిరవి,వైస్ చైర్‌పర్సన్ లతావి జేందర్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్, ఏఇ, ఆర్ఐ,వివిద విభాగాల అధికారులు, కౌన్సిలర్‌లు సోహెల్ , నగరాజు, రామప్ప, ఆశ్విన్, విష్ణు, శ్రీకాంత్, కొత్తపల్లి శ్రీకాంత్, రమేష్, రాజేందర్‌రెడ్డి, హఫేజ్ షఫీ, సమీ తదితరులు పాల్గొన్నారు.

సవవేశంలో ప్రశ్నిస్తున్న సభ్యులు

కర్షకుల కంట కన్నీరు

రాశి పత్తి విత్తనంతో నష్టపోయామంటున్న రైతులు

వ్యవసాయాధికారినికి వినతి

వంగూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని, వ్యవసాయాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతన్నలకు పంట సేద్యంపై అవగాహన కల్పించారు. రాశి 665 పత్తి రకం సాగు చేసినట్లు అయితే పంటను సాగు చేసేందుకు రూ.4వేలను అందించి రైతుకు మేలు చేస్తామని రాశి కంపెనీ వారు పత్తి విత్తనాలను రైతులకు అందించారు. కానీ నేటి వరకు రాశి పత్తి విత్తనాలు సాగు చేసిన రైతులకు ఎకరాలకు రూ.4వేలు అందిస్తామన్న మాట అమలుకు నోచుకోలేదు. సాగు చేసిన పత్తి రైతుల జాబితాను వ్యవసాయాధికారులు ప్రభుత్వానికి పంపించిన ఫలితం లేకపోయింది. దీనికి తోడు వంగూరు మండలంలో 160 ఎకరాల్లో రాశి పత్తి విత్తనాలను రైతులు సాగు చేశారు. వంగూరు, చౌదర్‌పల్లి, గాజర, తుమ్మలపల్లి గ్రామాల్లో రైతులు రాశి 665 రకం పత్తి విత్తనాలను సాగు చేసినప్పటికి ఒక్క గూడ కూడా పట్టకపోవడంతో రైతన్న చేసిన సేద్యం వృధా అయ్యిందని, రాశి కంపెనీ అందించిన 665 రకం పత్తి విత్తనాలతో సేద్యం చేస్తే నష్టాల పాలయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి రాశి కంపెనీ వారు 665 రకం పత్తి విత్తనాలను అందించిన పాపనికి రైతన్నలు సాగు చేయడంతో రాశి కంపెనీ వారు ఎకరానికి అందిస్తామన్న రూ.4వేలు ఇవ్వకపోగా సుమారు 2 నెలల పాటు చేసిన కష్టం వృధా కావడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయామని కన్నీరు మున్నీరుగా విలపించారు. సోమవారం వంగూరు మండలంలోని రాశి 665 రకం పత్తిని సాగు చేసిన రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఏఓ తనూజరాజ్‌కు వినతి పత్రం అందించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు.

ఏఓ తనూజరాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్న క్కామకులు

హచరీస్ కార్మికుల ఆందోళన

హత్నూర అక్టోబరు 31, ప్రభాతవార్త: హత్నూర మండలం కోడిపాక గ్రామం పరిధిలోని డైమండ్ హచరీస్ పరిశ్రమలో తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ, పరిశ్రమ గేటె ఏదుట సోమవారం ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. గత కొన్ని నెలలుగా తమ డిమాండ్లు నెరవేర్చాలని విన్నవించినప్పటికి పట్టించుకోకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి నాగరాజు మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం కావాలనే బోనస్ ఇవ్వడంలేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలేదని ఆరోపించారు.పరిశ్రమలో కోడి మలవిసర్జన తీయాలన్న కనీసం గ్లౌజులు,గాంషాస్,మాస్కులు ఇవ్వకుండా కార్మీకులతో పనిచేయిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్యజువల్ కార్మీకులకు చట్టప్రకాచం వేతానాలు ఇవ్వడం లేదని అన్నారు. కార్యాక్రమంలో యూనియన్ నాయకులు ర మేష్, శకూర్ , లింగం, ఏల్లయ్య, రవి, బడేశా,శ్రీనివాస్‌గౌడ్,ప్రబాకర్, శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హత్నూర అక్టోబరు 31, ప్రభాతవార్త: హత్నూర మండంలోని వివిద గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలను సోమవారం హత్నూర జడ్పీటిసి అంజేయులు, ఎంపిపి నర్సింలు, సర్పంచ్‌ల ఆద్వర్యంలో ప్రారంభించారు. పండించిన వరిధన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతూ ధరలను పోందాలని వారు రైతులను కోరారు. ఆయా వరికొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన దాన్యాన్ని తూకం వేసి ప్రారంభించారు.కార్యాక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహ్మారెడ్డి,రాంచెంద్రారెడ్డి, ఆశయ్య, వెంకటేశంగప్తా, వీరస్వామీగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణ,అజ్జు, అసీఫ్,కిషోర్,పండుగ రవి, దూడి పోచయ్య, ఆయా గ్రామాల్ల ప్రజాత్రినిదులు పాల్గొన్నారు.

గీతమ్‌లో జాతీయ ఐక్యత దినోత్సవం

పటాన్‌చెరువు, అక్టోబరు 31, ప్రభాతవార్త: భాతర తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురష్కరించుకుని సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని విద్యార్థులు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. గీతంలోని గాంధీ విగ్రహం నుంచి విద్యార్థులు ప్రారంభమైన ర్యాలీ గీతం ప్రాంగణాన్ని చుట్టివచ్చారు. దేశ ఐక్యతను పెంపొందించడం, భారత దేశ చరిత్రను సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి పట్ల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి (యూనిట్-2) డాక్టర్ బిజయ కేతన్ సాహు వివరించారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేసిన రాజు

పాఠశాలకు ఫర్నిచర్ అందచేస్తున్న రాజు

జిన్నారం, అక్టోబరు 31, ప్రభాతవార్త: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్‌కు పివిఎన్ఎన్ రాజు 2లక్షల రూపాయల విలువ చేసే ఫర్నిచర్‌ను సోమవారం అందచేశారు. మాజీ జడ్పీటిసి సభ్యులు కొలన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డిలు పాఠశాలకు ఫర్నిచర్‌ను అందచేశారు. విద్యార్థుల సౌకర్యార్థం రాజు ఫర్నిచర్ అందచేయడం ఆనందంగా ఉందని వారు రాజును అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బాలకృష్ణ, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, చిన్ని కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివక్షత లేని సమాజ నిర్మాణం

-దళితుల ఆలయ ప్రవేశం

వంగూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త: ప్రజల్లో కుల మత తారతమ్యం లేకుండా మనుషులంతా సమానమేనని, ప్రతి ఒక్కరు స్నేహ పూర్వకంగా మెలిగి ప్రేమ, అప్యాయతలను పంచుకోవాలని తహసీల్దార్ రాజునాయక్ అన్నారు. సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా వంగూరు మండలంలోని చాకలి గుడిసెల గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజునాయక్, ఎఎస్ఐ అంజయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో ఉన్న దళితులను ఆలయ ప్రవేశం చేయించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజునాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఎక్కడ ఒక చోట కుల మత బేధాలు తలెత్తి ప్రజల మధ్యన బాగోద్వేగాలు చోటు చేసుకుంటున్నాయని, అలాంటి వాటిని నామరూపాలు లేకుండా చేసి ప్రజలంతా కలిసికట్టుగా ఉండే విధంగా చేయాలన్నారు. కులాలు, మతాల పేరిట ప్రజల్లో రెచ్చగొట్టే విధానాన్ని మానుకొని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి జీవించి గ్రామాలను అభివృద్ధి పర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీటీ భీష్మనాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిజాల కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాల మహానాడు మండల అధ్యక్షులు విష్ణు, గాజర గ్రామ ఉప సర్పంచ్ సైదులు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లేష్, సర్పంచ్ పూజితరాజ్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆలయం ప్రవేశం చేస్తున్న దృశ్యం

రాయికోడ్ తహసీల్దార్‌గా ప్రభులు

సంగారెడ్డి, అక్టోబరు 31, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా బి ప్రభులు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వట్‌పల్లి తహసీల్దార్‌తా విధులు నిర్వహించిన ప్రభులును ఉన్నతాధికారులు రాయికోడ్‌కు బదిలీ చేయడంతో సోమవారం మండలానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభులును ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. క్యార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిశెట్టి, ఇందూర్ మాజీ సర్పంచ్ మాణిక్యం,జంబ్గి సర్పంచ్ పార్వతీ, నాయకులు శివకుమార్‌లు పాల్గొన్నారు.

సందరంను సద్వినియోగం చేసుకోండి

న్యాల్‌కల్, అక్టోబరు 31, ప్రభాతవార్త: ప్రతి మాసంలో మూడవ మంగళవారం నిర్వహించే సందరం శిబిరాన్ని నవంబర్ 2వ బుధవారం ఈ నెల 9వ తారీఖున నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గాయత్రి దేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జరిగే సదరం శిబిరంలో పరీక్షలు చేయించుకునే వారు ఈ నెల 1వ తేదీన మీ సేవా కేంద్రాల్లో స్లాట్స్‌లను బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు 2వ తేదీని సంగారెడ్డికి చేరుకుని క్యాంప్‌కు హాజరయ్యే అవకాశం ఉంటుందని, ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైభవంగా ఛట్ పూజలు.. పాల్గొన్న ఎమ్మెల్యే

ఛట్ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, అక్టోబరు 31, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరువులోని సాకి చెరువు కట్టపై ఛట్ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఛట్ పూజా కార్యక్రమాల్లో పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాకి చెరువు కట్టపై పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రజలు పూజా కార్యక్రమాలను పండగలా ఘనంగా ఆనందోత్సవాలతో చేసుకున్నారు. వచ్చే సంవత్సరం జరుపుకునే ఛట్ పూజలను సాకి చెరువు కట్టపై సూర్య భగవాన్ దేవాలయాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రజలకు హామి చేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, టిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఆఫ్జల్, సందీప్ సింగ్, జై కిషన్‌లతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, అక్టోబరు 31, ప్రభాతవార్త: మండల తహసీల్దార్‌గా కిషన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కోహీర్ మండలం నుంచి నాగల్‌గిద్ద మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో సోమవారం నాగల్‌గిద్ద తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని పదవీ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీ